క్లుప్తంగా

ఎమ్మెల్యే అన్నా సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న అన్నా రాంబాబు, జంకె వెంకటరెడ్డి

మార్కాపురం: మండలంలోని శివరాంపురంలో 10 కుటుంబాల వారు శనివారం రాత్రి ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి ఆయనతో పాటు జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీలో అందరికీ న్యాయం జరుగుతుందని, పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో తనతో పాటు ఎంపీ అభ్యర్థి డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి గెలిపించాలని కోరారు. గడిచిన ఐదేళ్లలో జరిగిన అభివృద్ధిని ప్రతి ఒక్కరూ గమనించాలని, ప్రతి కుటుంబంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో మంచి జరిగినా, ప్రభుత్వ పథకం అందినా ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఆశీర్వదించాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో సీహెచ్ మల్లికార్జున, ఎన్నిక చిన్న సుబ్బయ్య, మూడమంచు శ్రీనివాసులు, గుమ్మా వెంకటేశ్వర్లు, ఆవుల అల్లూరయ్య ఉన్నారు. ఎంపీపీ బండి లక్ష్మీదేవి కృష్ణారెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ కొండయ్య, కంది ప్రమీలారెడ్డి, లయోలా చెంచిరెడ్డి, మండల కన్వీనర్ సత్యనారాయణ యాదవ్, సర్పంచ్ నాద బ్రహ్మం ఉన్నారు.

జగనన్నతో ముస్లింలకు మేలు

- ముస్లిం ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ షంషీర్ ఆలీ బేగ్



ఓట్లు అభ్యర్థిస్తున్న బేగ్, నూర్జహాన్

పొదిలి: దివంగత మహానేత వైఎస్సార్, సీఎం జగనన్నతోనే ముస్లింలకు ఎనలేని మేళ్లు జరిగాయని ముస్లిం ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ షంషీర్ ఆలీ బేగ్ అన్నారు. శనివారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఆయన పట్టణ కన్వీనర్ నూర్జహాన్ బేగంతో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. వైఎస్సార్ ఇచ్చిన రిజర్వేషన్ల మూలంగా ముస్లింల కుటుంబాలు లబ్ధి పొందాయన్నారు. బీజేపీతో కూటమి కట్టిన చంద్రబాబు నాయుడు మరో మారు ముస్లింలకు మాయమాటలు చెబుతున్నారన్నారు. ఆ మాటలను నమ్మి మోసపోవద్దని కోరారు. పట్టణ కన్వీనర్ నూర్జహాన్‌బేగం మాట్లాడుతూ జగనన్న ముస్లింలకు మరిన్ని మేళ్లు చేస్తారన్నారు. ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబులకు ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి, వేయించి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రచార కార్యక్రమంలో మైనారిటీ జిల్లా కార్యదర్శి వర్షం ఫిరోజ్, మాజీ ఎంపీటీసీ గౌసియాబేగం, నాయబ్ రసూల్ పాల్గొన్నారు.

పోస్టల్ ఓటింగ్‌ను పరిశీలించిన అబ్జర్వర్



ఓటింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న పరిశీలకుడు

గిద్దలూరు రూరల్: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం నిర్వహించిన పోస్టల్ ఓటింగ్‌ను ఎన్నికల పరిశీలకుడు మయూర్ కె.మెహతా పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవీఎంలను, ఓటింగ్ విధానాన్ని నిశితంగా గమనించారు. మండలంలోని దిగువమెట్ట చెక్‌పోస్టును తనిఖీ చేశారు. పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. ఎన్నికల సమయంలో ప్రతి అధికారి నిబద్ధతతో పని చేయాలని సూచించారు. ఆర్వో డి.నాగజ్యోతి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు సిద్ధార్థ్, వి.శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్



ఓటు వేసినట్లు సిరా గుర్తు చూపుతున్న ఉపాధ్యాయుడు రవిచంద్ర

మార్కాపురం: స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రారంభమైంది. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ పోలింగ్ నిర్వహించారు. శనివారం పీఓలు, ఏపీఓలు, ఇతర పోలింగ్ సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఏఆర్ఓ రవికుమార్, ఎలక్షన్ డీటీ భాగ్యలక్ష్మితో పాటు తదితరులు పరిశీలించారు. ఈ నెల 7 వరకూ పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ జరగనుంది. పోలీస్ సిబ్బంది ఈ నెల 7వ తేదీన, ఇతర జిల్లాల్లో ఓటు హక్కు కలిగి ఉండి ఈ జిల్లాల్లో పనిచేస్తున్న సిబ్బందికి ఈ నెల 6వ తేదీన పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలి.

ప్రజల గుండెల్లో నిలిచిన సీఎం జగనన్న



బచ్చలకూరపాడు ఎస్సీ కాలనీలో కేక్ కట్ చేస్తున్న అన్నా రాంబాబు, జంకె వెంకటరెడ్డి

కొనకనమిట్ల: నవరత్నాల పథకాలను అర్హులకు అందించి ప్రజల హృదయాల్లో నిలిచింది ముఖ్యమంత్రి మన జగనన్న ఒక్కరే అని, రాష్ట్రాన్ని అన్నీ రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు రానున్న రోజుల్లో ప్రజలందరూ మరోసారి సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు అన్నారు. మండలంలోని బచ్చలకూరపాడు, బాలసాహెబ్‌పల్లి, మెట్టువారిపల్లి, ఎస్సీ కాలనీలో శనివారం వారు ఎన్నికల ప్రచారం చేశారు. ప్రజలకు అభివాదం చేస్తూ ప్రచారాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే అన్నా రాంబాబు, జంకె వెంకటరెడ్డి, మండల పార్టీ నాయకులకు వైస్ ఎంపీపీ మెట్టు వెంకటరెడ్డి, గ్రామ సర్పంచ్ మెట్టు రమణమ్మల ఆధ్వర్యంలో అపూర్వ స్వాగతం లభించింది. అన్నా, జంకె మాట్లాడుతూ శుక్రవారం పొదిలికి వచ్చిన టీడీపీ నేత చంద్రబాబునాయుడు మోసపు మాటలనే ప్రజలకు వల్లవేశాడని, చంద్రబాబు ఎల్లకాలం సామాన్యులను మోసం చేయలేవని మండిపడ్డారు. టీడీపీ అభ్యర్థి బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తున్నాడని, ఓటెయ్యకపోతే తల తీసుకుంటానంటూ మొసలి కన్నీరు కారుస్తున్నాడని, నీ మాటలు జనం వినే పరిస్థితిలిలో లేరని తెలుసుకోవాలన్నారు. జిల్లా సర్వోతోముఖాభివృద్ధికి సీఎం జగన్ తోడ్పాటు అందించారని, ముఖ్యంగా పశ్చిమ ప్రాంత ఆశాజ్యోతి వెలిగొండ ప్రాజెక్ట్‌ను పూర్తి చేసి జాతికి అంకితం చేశారన్నారు. ప్రజలందరూ మరోసారి వైఎస్సార్ సీపీకి అండగా నిలిచి మంచి ప్రభుత్వాన్ని ఆశీర్వదించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, నియోజకవర్గ అభ్యర్థినైనా తనకు ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎస్సీ కాలనీ చర్చిలో ప్రార్థనలు అనంతరం కాలనీ యువకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి «అన్నా» వెల్‌కమ్ అంటూ 15 కేజీల కేక్ కట్ చేశారు. ఎంపీపీలు మోరబోయిన మురళీకృష్ణ యాదవ్, వాకా వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ మెట్టు వెంకటరెడ్డి, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, మండల పార్టీ కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, మండల పార్టీ సమన్వయకర్త ఉడుముల గురవారెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ సూరవరపు పెదవెంకటరెడ్డి, పార్టీ జిల్లా విద్యార్థి విభాగం కార్యదర్శి ఏలూరి సంజీవరెడ్డి పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న కల్పనరెడ్డి, ఇతర వైఎస్సార్ సీపీ నాయకులు

పేదలకు సంక్షేమ పథకాలతో లబ్ధి

గిద్దలూరు రూరల్: జగనన్న ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు పేదలకు లబ్ధి చేకూరిందని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి సతీమణి కల్పన అన్నారు. ప్రచారంలో భాగంగా మండలంలోని తిమ్మాపురం, పాదలకుంటపల్లెలో ఆమె శనివారం ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తిరిగి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కావాలంటే ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుపై మీ ఓటు వేయాలన్నారు. గిద్దలూరులో నాగార్జునరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. గ్రామ సచివాలయాల ద్వారా ప్రతి గ్రామంలో మెరుగైన సేవలు అందించిన జగనన్న ప్రభుత్వాన్ని తిరిగి ఎన్నుకోవాలన్నారు. గడప గడపకు ప్రభుత్వ పథకాలను చేరవేసిన ఏకైక ప్రభుత్వం మన జగనన్న ప్రభుత్వం అని గుర్తుచేశారు. ఎంపీపీ కడప లక్ష్మి, మాజీ ఎంపీపీ కడప వంశీధరరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు కోటా రమేష్, బి.ఓబులరావు పాల్గొన్నారు.

చెవిరెడ్డి, రాంబాబులను గెలిపించండి



ప్రచారం చేస్తున్న ఇస్మాయిల్, కౌన్సిలర్లు

మార్కాపురం: అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ఒంగోలు పార్లమెంటు వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అన్నా రాంబాబును గెలిపించాలని ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, 8వ బ్లాక్ కౌన్సిలర్ దొడ్డ భాగ్యలక్ష్మి, 4వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ కనక దుర్గ, 9వ వార్డు కౌన్సిలర్ ఎం.సిరాజ్‌బేగ్, 13వ వార్డు కౌన్సిలర్ మున్సిపల్ వైస్ చైర్మన్–2 సీహెచ్ అంజమ్మ శ్రీనివాసులు, 7వ వార్డు కౌన్సిలర్ కొత్త వెంకట కృష్ణ, 24వ వార్డు కౌన్సిలర్ బుశ్శెట్టి నాగేశ్వరరావు, 27వ వార్డు కౌన్సిలర్ కశ్శెట్టి నగేష్ కుమార్, 11వ వార్డు కౌన్సిలర్ దేవకరుణమ్మ, 5వ వార్డు కౌన్సిలర్ ముంగమూరి శ్రీనివాసులు, 1వ వార్డు కౌన్సిలర్ మారంరెడ్డి పుష్పలత, 30వ వార్డు కౌన్సిలర్ ఎం.నాగఅరుణ, 22వ వార్డు కౌన్సిలర్ కె.రామలక్ష్మమ్మతో పాటు ఏఎంసీ మాజీ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి, గుంటక వెంకటరెడ్డి తదితరులు శనివారం ఇంటింటా ప్రచారం చేశారు. ప్రతి ఒక్కరూ తమ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి జగనన్నను మళ్లీ సీఎంగా ఎన్నుకుందామని కోరారు. సంక్షేమ పథకాలు అమలుకావాలంటే మరోసారి ముఖ్యమంత్రిగా జగనన్న ఉండాలన్నారు. ప్రచార కార్యక్రమాల్లో 18వ బ్లాక్ కౌన్సిలర కరీముల్లా, మస్తాన్‌వలి, గుర్రం వెంకటేశ్వర్లు, ఆరీఫ్‌ఖాన్, యూసఫ్, సల్మాన్, కరీముల్లా, మున్వర్, హబీబ్, సోషల్ మీడియా ప్రతినిధి మహ్మద్ రఫీ, రాచకొండ శ్రీనివాసులు, రామిరెడ్డి పాల్గొన్నారు.

నమూనా బ్యాలెట్ పత్రాల పంపిణీ



నమూనా బ్యాలట్‌లు అందిస్తున్న నాయకులు

మార్కాపురం రూరల్: వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే అన్నా రాంబాబు, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి గెలిపించాలని మండలంలోని వేములకోట వైఎస్సార్ సీపీ బూత్ కమిటీ సభ్యులు శనివారం ప్రచారం చేశారు. ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలంటూ ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ ప్రభుత్వం కొనసాగాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రెండో సారి గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కోరారు. రాష్ట్రంలో నవరత్నాలతో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి 99 శాతం అమలు చేసిన ఘనత సీఎం జగనన్నకే దక్కుతోందన్నారు. బూత్ కమిటీ నాయకులు జంకె వెంకట నారాయణరెడ్డి, ఎంపీటీసీ వీరయ్య, సర్పంచ్ గురవయ్య, నాయకులు తిరుమలరెడ్డి కాశిరెడ్డి, దండా శ్రీనివాసరెడ్డి, జంకె మోహన్‌రెడ్డి, ఆవులయ్య, గోగు కొండయ్య పాల్గొన్నారు.

మంచి జరగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి



ప్రచారం చేస్తున్న అన్నా అనూష

మార్కాపురం టౌన్: గడిచిన ఐదేళ్లలో మీకు మంచి జరిగినా, రాబోయే రోజుల్లో మంచి జరగాలన్నా ఫ్యాన్ గుర్తుపై ఓటేసి మార్కాపురం అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అన్నా రాంబాబు, ఒంగోలు పార్లమెంటు వైఎస్సార్ సీపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలకు ఓట్లేసి గెలిపించాలని అన్నా రాంబాబు కోడలు అనూష కోరారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె 19వ బ్లాక్‌లో కౌన్సిలర్ రంగలక్ష్మమ్మ, రంగయ్య, 16వ బ్లాక్‌కౌన్సిలర్ దారివేముల హర్షిత తదితరులతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి ఫ్యాన్ గుర్తుపై ఓటేయాలని కోరారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో..

వైఎస్సార్ సీపీ మార్కాపురం అభ్యర్థిగా పోటీ చేస్తున్న అన్నా రాంబాబు, ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను గెలిపించాలని కోరుతూ మార్కాపురం పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్, పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు చిర్లంచర్ల బాల మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. మార్కాపురం అభివృద్ధి చెందాలంటే అన్నా రాంబాబును గెలిపించాలని ఓటర్లను కోరారు. ఆర్యవైశ్య ప్రముఖులు తాళ్లపల్లి ప్రసాద్, టి.బాలసుబ్బారావు, బొగ్గరపు శేషయ్య, కొప్పరపు కుమార్, మలిపెద్ది కేశవ, పువ్వాడ ప్రసాద్, జి.రామారావు, సీహెచ్ శేఖర్, రత్నం శెట్టి, నేరెళ్ల బద్రీ, నరసింహ, సీహెచ్ నాగరాజు, రామడుగు రమేష్, గోపి, నారాయణ రమేష్, కాళ్ల ఆది, గొంట్ల కృష్ణ, వి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే కేపీ పరామర్శ



మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

గిద్దలూరు రూరల్: పట్టణంలోని అంకాలమ్మ ఆలయం సమీపంలో నివాసం ఉండే వృద్ధాప్య పింఛన్‌దారుడు శివరాత్రి తిక్కస్వామి తన పింఛన్ డబ్బుల కోసం బ్యాంకుల చుట్టూ తిరుగుతూ వడదెబ్బ కారణంగా మృతి చెందాడు. విషయం తెలుసుకున్న గిద్దలూరు వైఎస్సార్ సీపీ అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి.. తిక్కస్వామి మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధులపై జగనన్న ప్రభుత్వానికి ఉన్న శ్రద్ధ ఏ ప్రభుత్వానికీ లేదన్నారు. తన పింఛన్ డబ్బుల కోసం బ్యాంక్‌ల చుట్టూ తిరుగుతూ వడదెబ్బ కారణంగా తిక్కస్వామి చనిపోవడం చాలా బాధాకరమన్నారు. బాధిత కుటుంబానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువుల పింఛన్లు ఇంటి వద్దే పంపిణీ చేసే వలంటీర్ల సేవలను కొనసాగించి ఉంటే ఇటువంటి మరణాలు సంభవించవన్నారు. ఆయన వెంట వైఎస్సార్ సీపీ నాయకులు డాక్టర్ భూమా నరసింహారెడ్డి, పాలుగుళ్ల అనసూయమ్మ, కావేటి ఈశ్వర్ నాయుడు ఉన్నారు.

బాబుకు ఓటేస్తే మళ్లీ చీకటి రోజులే



సత్యవోలులో ఎన్నికల ప్రచారం చేస్తున్న పద్మారెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు

రాచర్ల: చంద్రబాబుకు ఓటేస్తే మళ్లీ పేదల జీవితాలు అంధకారమవుతాయని మార్కాపురం ఎమ్మెల్యే, గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి అక్క పద్మారెడ్డి అన్నారు. మండలంలోని సత్యవోలులో శనివారం ఉదయం ఆమె ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పి మోసం చేశారన్నారు. చివరకు నిరుద్యోగ భృతి సైతం ఇవ్వలేదన్నారు. 2014 నుంచి 2019 వరకూ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించకుండా వారి జీవితాలను నాశనం చేశారన్నారు. అనంతరం ఇంటింటా తిరుగుతూ గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు కోరారు. సత్యవోలు సర్పంచ్ చరుకుపల్లి బాలీశ్వరమ్మ, మాజీ సర్పంచ్ పాలుగుళ్ల రంగస్వామిరెడ్డి పాల్గొన్నారు.

16 మంది వలంటీర్ల రాజీనామా



రాజీనామా పత్రాలు అందజేస్తున్న వలంటీర్లు

రాచర్ల: మండల కేంద్రం రాచర్ల సచివాలయం పరిధిలో పనిచేస్తున్న 15 మంది వలంటీర్లు, జేపీ చెరువు పంచాయతీలో పనిచేస్తున్న ఒక వలంటీర్ శనివారం స్వచ్ఛందంగా తమ వలంటీర్ పోస్టులకు రాజీనామా చేశారు. ప్రతిపక్ష పార్టీలు తమ పట్ల అనుచితంగా వ్యవహరించడం వల్లే మనస్తాపానికి చెంది రాజీనామా చేస్తున్నట్లు వలంటీర్లు ప్రకటించారు. ఎంపీడీవో కార్యాలయంలో సూపరింటెండెంట్ వెంకటరామిరెడ్డికి రాజీనామా పత్రాలు అందజేశారు.

గ్రామాల్లో పోలీసుల కవాతు



సిద్ధవరంలో పోలీసుల కవాతు

కొనకనమిట్ల: త్వరలో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు శాంతి భద్రతల గురించి తెలియజేసేందుకు శనివారం ఎస్‌ఐ మాధవరావు, ఏఎస్‌ఐ గోపాలకృష్ణ పర్యవేక్షణలో సీఆర్పీ పోలీసులు కవాతు నిర్వహించారు. గార్లదిన్నె, సిద్ధవరం గ్రామాల్లో పోలీసులు కవాతు నిర్వహించి ప్రజలు ఎలాంటి గొడవలు లేకుండా, క్షణికావేశాలకు పోకుండా ఉండి ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించుకోవాలన్నారు. గ్రామాల్లో ఏమైనా ఇబ్బందులు ఉంటే పోలీసులకు తెలియజేయాలని ఎస్‌ఐ మాధవరావు ప్రజలను కోరారు.

జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందాం..



ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కేపీ సోదరి అరుణారెడ్డి

బేస్తవారిపేట: అభివృద్ధి, సంక్షేమం కొనసాగింపు కోసం జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందామని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సోదరి అరుణారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పోతురాజుటూరు, యాచవరం, రంగాపురంలో ఆమె ఎన్నికల ప్రచారం చేశారు. సంక్షేమ పథకాలు గడప వద్దకే అందాలంటే వైఎస్సార్ సీపీని ఆదరించాలని కోరారు. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యేగా కేపీ నాగార్జునరెడ్డి, ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎంపీపీ ఎం. వెంకట్రావ్, జెడ్పీటీసీ చెన్ను విజయ, సొసైటీ బ్యాంక్ అధ్యక్షుడు ఏ.కేశవరెడ్డి, సర్పంచ్ జి.నాగిరెడ్డి, నాయకులు రామకృష్ణ, చెన్నారెడ్డి, మధుమోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఓటుతో టీడీపీకి బుద్ధి చెప్పండి



తెల్లగట్లలో ప్రచారం చేస్తున్న తాటిపర్తి చంద్రశేఖర్ భార్య భాగ్య సీమా చౌదరి

పుల్లలచెరువు: ప్రజలకు చేరువలోనే పాలన సాగాలన్నా.. సంక్షేమ పథకాలు, వలంటీర్ వ్యవస్థ కొనసాగాలన్నా సీఎం జగన్ మరోసారి ముఖ్యమంత్రి అయ్యేలా అంతా ఆశీర్వదించాలని యర్రగొండపాలెం ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ సతీమణి భాగ్యసీమా చౌదరి అన్నారు. శనివారం మండలంలోని తెల్లగట్ల, శతకోడు, అక్కపాలెం గ్రామాల్లో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీడీపీ నాయకులకు ఎన్నికలప్పుడే ప్రజలు గుర్తుకొస్తారని, ఓట్ల కోసం అమలు చేయలేని హామీలు ఇస్తుంటారని, వారు ఎన్ని అబద్ధాలు చెప్పినా ఎవరూ నమ్మి మోసపోవద్దని సూచించారు. ఇంటి వద్దకే నాయకులు, అధికారులు వచ్చే పాలన కావాలంటే తప్పని సరిగా అంతా జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ప్రజలను కోరారు. స్వార్థంతో పింఛనుదారులను టీడీపీ నాయకులు ఎంతో ఇబ్బంది పెడుతున్నారన్నారు. అలాంటి వారికి ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఫ్యాన్ గుర్తుపై రెండు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా తాటిపర్తి చంద్రశేఖర్, ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిలను ఓట్లు వేసి గెలిపించాలన్నారు. ఎంపీపీ వెంకటయ్య, సర్పంచ్ జ్యోతి, నాయకులు పోలిరెడ్డి, కృష్ణారెడ్డి, కృష్ణ, యోహాను, జక్కె వెంకటేశ్వర్లు, భూషణం, మహిళా నాయకురాలు అరుణారెడ్డి పాల్గొన్నారు.

కందులాపురంలో ఎన్నికల ప్రచారం



కందులాపురంలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కేపీ మరదలు శ్రీలత, వైఎస్సార్ సీపీ నాయకులు

కంభం: మండలంలోని కందులాపురం, సైదాపురం, నడింపల్లి గ్రామాల్లో శనివారం సాయంత్రం నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి మరదలు శ్రీలత ముమ్మరంగా ఎన్నికల ప్రచారం చేశారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు తెలిపి ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటు వేసి గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రచార కార్యక్రమంలో ఎంపీపీ చేగిరెడ్డి తులశమ్మ, మండల కన్వీనర్ గొంగటి చెన్నారెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నెమలిదిన్నె చెన్నారెడ్డి, ఎంపీటీసీ సుజాత, రెడ్డెం బాలిరెడ్డి, పెరుమారెడ్డి నందిరెడ్డి, మిట్టా భాస్కర్ రెడ్డి, నెమలిదిన్నె సత్యం, పాలగిరి శరభారెడ్డి, చిన్న చెన్నారెడ్డి, సుబ్బరాయుడు, పిల్లి శ్రీనివాసులు, నాగిరెడ్డి, గుడిసె వెంకటేశ్వరరెడ్డి, కృష్ణారెడ్డి, రంగారెడ్డి, పిదప భాస్కరరెడ్డి, రాఘవరెడ్డి పాల్గొన్నారు. కంభంలో స్థానిక నాయకులు ఆయా బూత్‌ల్లో ప్రచారం చేశారు.

ఫ్యాను గుర్తుకు ఓటు వేయండి



ప్రచారం చేస్తున్న పద్మ, వైఎస్సార్ సీపీ నాయకులు

గిద్దలూరు రూరల్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలంటే ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలని గిద్దలూరు అభ్యర్థి, మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సోదరి పద్మ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని రాచర్ల రోడ్డులోని మసీదు రోడ్డు, రొట్టెల వెంకటరెడ్డి బజారు, పూల వీధిల్లో శనివారం ఆమె ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తిరిగి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కావాలంటే ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలన్నారు. గిద్దలూరులో నాగార్జునరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. జగనన్న ప్రవేశ పెట్టిన ప్రభుత్వ పథకాల గురించి ఇంటింటా ప్రచారం చేశారు. వైఎస్సార్ సీపీ నాయకులు పాలుగుళ్ల నరసింహారెడ్డి, సుబ్బారెడ్డి, దేమా శ్రీరాములు యాదవ్ పాల్గొన్నారు.